# ఒక నోరూ- రెండు చేతులూ

రచన: ఐ.కవిత

చెడిపోతే చెన్నపట్నం పొమ్మని పాత సామెత
కూడు దొరికేచోట కాలానుకోమని నేటికాలం చెప్పేమాట.
ఇప్పుడు కూడు పెట్టేవి పట్నాలే. అందుకే పొట్టచేత పట్టుకుని అందరూ పట్నాలే చేరుతున్నారు. అయితే అడ్డంగానూ నిలువుగానూ కూడా పందికొక్కులా తెగ బలిసిపోయిన పట్నాలు- పని చూపి- ఆహారం పెట్టే మాటెంత నిజమో- ఆశ్రయమివ్వని మాటా అంత నిజమే. అందుకే పట్నాలకయిదారు కిలోమీటర్ల దూరంలో పల్లెలో వాడలో. కూడుకి- పట్నం- గూడుకి పల్లె.

అలాటి ఒక పారిశ్రామిక పట్నానికి అనుబంధంలా ..తోకలా... ఆ పల్లె. వాటి మధ్య పట్టుమని రెండు కోసుల దూరమయినా లేదు. కానీ వాటి మధ్య ఎంత అంతరం!

పట్నంలో ఆకాశహర్మ్యాలు ఇక్కడ నేలనంటిన గుడిసెలు

పట్నంలో రోడ్లు ఇక్కడ సందుగొందులు

పట్నంలో కరెంట్ కుళాయిలూ పల్లెలో బుడ్డిదీపాలూ బోరింగులూ

అక్కడ ఐశ్వర్యాలు ఇక్కడ పేద



రికాలు

అక్కడ సుఖాలు ఇక్కడ దుఃఖాలు

పట్నంలో సౌలభ్యాలు ఇక్కడ సమస్యలు

పట్నంలో భూస్వాములు పల్లెల్లో రైతు కూలీలు

అక్కడ విద్య ఇక్కడ అవిద్య

పట్నాల్లో రాజకీయాలు పల్లెల్లో అరాజకీయాలు

భారతదేశానికి జీవనాడులని రాజకీయ నాయకులచే పొగడబడే పల్లెల అసలు రూపమిది. దేశానికి వెన్నెముకగా కీర్తించబడే నిజమైన రైతు భూస్వామి కోసం లాభాలు చేసి పెట్టే కూలీ మాత్రమే. శ్రమ యితనిదీ, సొమ్ము తనది. మనది నిజానికి పెట్టుబడిదారీ వ్యవస్థ కాదు, ప్రజాస్వామ్య వ్యవస్థా కాదు, మిశ్రమ వ్యవస్థా కాదు, దోపిడీ వ్యవస్థ. అందుకే పేదలకు, సామాన్యులకు ఈ అవస్థ.

భారతదేశవు పల్లెలు– జనాభా– పేదరికం అనే అంశం మీద పరిశోధించి జనాభా అదుపుకి మార్గాలు సూచించే పనిమీద అతనక్కడికి వచ్చాడు. పగలందరూ పనులోకి పోతారని పొద్దువాలేవేళకి వొచ్చాడు.

గోధూళివేళ.. అహ.. గేదె ధూళి వేళ, ఔను. అక్కడన్నీ గేదెలే వున్నాయి మందల్లో. మచ్చుకేనా ఒక్క గోవు లేదు.

సంజెవెలుగు సమసి.. చీకటి ముసురుకుకుంటున్న వేళ అతను పోలయ్యనే రిక్షా కార్మికుడి గుడిసె పరిసరాలకు వొచ్చాడతనధిక సంతానవంతుడని విని, అతని కుటుంబ స్థితి ద్వారా కొన్ని విషయాలు తెలుసుకోవచ్చని. అంతేకాదు – మందెక్కువ– మజ్జిగ పలచన, చిన్న కుటుంబం చింతలు లేని కుటుంబం– ఎక్కువమంది పిల్లలుంటే దరిద్రముండి సుఖముండదని.. ప్రస్తుతం దేశాన్నెదుర్కొంటున్న ప్రధాన సమస్య అధిక జనాభాయే అని నచ్చచెప్పి యికనయినా వాళ్లు కుటుంబ నియంత్రణ పాటించగలిగేటట్టు చేస్తే తన ప్రయాణం సఫలమయినట్టే– అని కూడా భావించాడు. అది సాధించాలంటే వాళ్ల జీవన విధానం కొంచెం పరిశీలించి తెలివితేటలూ, లౌక్యమూ ప్రదర్శిస్తూ కీలెరిగి వాత పెట్టాలి. అవుడే కార్యం సాధ్యమౌతుంది. వీళ్ల దంపతులలో ఒకరి కాపరేషన్ చేయించగలిగితే –నిజంగా వీళ్ళింట్లో దీపం పెట్టినట్టే. ఈవూరి చివర గుడిసె ముందు చెట్టుండడమూ మంచిదే అయింది.

దాని వెనుక నక్కి.. వారిని గమనించి– సరైన క్షణంలో రంగ ప్రవేశం చేసి కార్యం సానుకూలం చేసుకోవచ్చు. ప్రయాణమూ, పరిశోధనా సార్థకం చేసుకోవచ్చు.

ఆ.. అదుగో.. ఆమె వొస్తూంది. ఈ గుడిసెకే కావొచ్చామె రాక.

వొచ్చింది. వొస్తూనే బొద్దుమన్న పెద్దయిన పతాళం బయటకు తీసి– తడక తలువు తాళం తెరిచి –ఓ గోనె తెచ్చి గుడిసె ముందరి మట్టి జాగాలో పరిచింది. ఆ మట్టి జాగా రోజూ తుడిచి కలాపి జల్లుతుండడం వల్ల కాబోలు బాగావే వుంది. కానీ ఆ యిల్లాలు మాత్రం ఏమీ బాగులేదు. పీలగా.. ఒంట్లో ఊపిరే లేనట్టుంది. ఆమె కట్టుకున్న చీర మాసి, మాసికలు పడి వుంది. ఒక్క ముక్కలో పేదరికమూ, అధిక సంతానంలతో మగ్గిపోయే మహిళ ఎలా వుంటుందో అలా వుంది. అంతకంటే మరోలా ఎలా వుంటుంది?

ఆమె నిస్త్రాణగా కూలబడింది గోనెమీద.

ఉస్సురస్సుమంటూ రెండు నిమిషాలు ఆపసోపాలు పడిందో లేదో దేమగాడు– రిక్షా ఈడ్చుకుంటూ వొచ్చాడు నీరసంగా. రిక్షాని చెట్టు కింద నిలబెట్టి వొచ్చి ఆమెకు చేరువలో కూలబడి– 'అదేదో బడ్జెటట. ధర్లన్నీ పెరిగిపోయాయట. రోజంతా రెక్కలు ముక్కలు చేసుకున్నా శేరు బియ్యానికి రాలేదు బాడుగ' అన్నాడు విచారంగా. సిగ్గుపడుతూనూ– తువ్వాలు తోకట్టిన బియ్యం మూట అందిస్తూ.

'నువ్వూ కిరాయిలు పెంచనేకపోయావా?'

'పెంచేద్దును కానీ బేరాలు మరీ తగ్గిపోతాయే. అసలుకే మోసమొచ్చేత్తదే. మా రిచ్చాబళ్ల పీకలమీదికి ఆటోలు, టాక్సీలూ ఒకటి కద? అదలా వుంచు.. నీ జీతం పెంచమను మీ యిళ్ళ వాళ్ళని..'

'పల్లెల్లోనూ, వాడల్లోను ఎవరి పన్లాళ్లే చేసుకుంటూర్లప్ప. మనుషులెట్టుకునే వాళ్లెందరు పాచిపనుల కయినా జీతం పెంచమన్నాననుకో, మా పని మేమే చేసుకోగలం. నువ్వికపన్లోకి రాకు అని బయటకు దోవ చూబిస్తారు.

'అయ్యో! నేనొచ్చీసేను' పదేళ్లుంటాయేమో కుర్రాడికి. నడుం కింద చింకి లాగూ తప్ప పైన చొక్కా ముక్కలేదు.

'ఎంతదెచ్చావ్?'

పగలంతా పండనక నీడనక సిత్తు కాగితాలేరి సంచులకెత్తితే మూడు రూపాయలు ముస్టేసేడు సావుకోరు మురిపించుకునీ మూలిగీ. అవెట్టి యివిగో ఎందుసేవల్దెచ్చినాను అంటూ చేటలోని బియ్యం పక్కన చేవలుంచాడు. ఉంచి అయ్యపక్కనే అతడు చేరగిలబడిపోయాడు. ఓ నిమిషం గడిచిందో లేదో–

'అమ్మో! నేనొచ్చీసేనే!' అంటూ ఎనిమిదేళ్ళ కుర్రాడు. వీడి జుట్టు చెదిరిపోయుంటుంది. వొళ్ళు మట్టి కొట్టుకుపోయింది. లాగు మాత్రమే వుంది వొంటికి.

'నూనెమ్మన్నాను, వొట్టుకొచ్చావా?'

'పట్నంలో పగలస్తమానమూ ఆ బంకు కాడకీ ఈ బంకుకాడికీ బొంగరంలా తిరిగి అడ్డమైన కార్లూ, స్కూటర్లు తుడిశాను చేతులరిగేలా. ఇవ్వనోళ్లివ్వనేలేదు. ఇచ్చినోళ్లయినా ముష్టేసినట్టు పది పైసలో పావ


**రూ. 2,50,000 /-ల విలువగల బహుమతులు గెలుపొందండి**

| | | |
|---|---|---|
| | | |
| | | |
| | | |

ప్రత్యేక బహుమతి:
హీరోహండా మోటార్ సైకిల్ (లేదా) చేతక్ స్కూటర్ (లేదా) కలర్ టి.వి.

| | | |
|---|---|---|
| 8 | 13 | 6 |
| 7 | 9 | 11 |
| 12 | 5 | 10 |

కన్సోలేషన్ బహుమతులు:

మ్యూచువల్ బెనిఫిట్ పథకము ప్రకారం కెమేరా, టూ-ఇన్-వన్, ట్రాన్సిష్టర్, శారీస్, రిస్టువాచ్.

పై సూచించిన నమూనాలో వలె కాంపిటీషన్ పోస్టుకార్డ్ / ఎన్వెలప్/ ఇన్‌లాండ్‌పై 9 ఖాళీ గడులను గీయండి. 7 నుంచి 15 వరకు గల అంకెలను ఉపయోగిస్తూ నిలువుగా, అడ్డముగా, ఏటవాలుగా ఎటుకూడినా మొత్తం 33 రావాలి.

ఒక అంకెను ఒక్కసారి మాత్రమే ఉపయోగించాలి. మీ ఎంట్రీలను 10 రోజులలోగా ఆర్డినరీ మెయిల్ ద్వారా పంపండి. ముందుగా చేరిన 10 ఎంట్రీలకు టైటాన్ వాచ్ గోల్డెన్ చైన్ బహూకరించబడును.

**SANDEEP TRADERS (AJSVP)**

POST BOX No: 14, NEW DELHI-110 008

లాయో తప్ప బండి తుడిచాడే అని- బండి గౌరవం నిలబెట్టుకున్నోళ్లే లేరు. సాయంత్రం వరకూ సేతులెంత అరగదీసుకున్నా ఆర్రూపాయలకంటే రాలేదు. మజ్జాన్నం బన్నుకీ టీకీ రూపాయి పోగా ఐదు రూపాయలు అట్టుకుని కోమటి కొట్టుకెడితే యిదుగో నాలుగు నూనె చుక్కలు రాల్చేడు. ఏదో బడ్జెటట. ధరలు పెరిగిపోనాయట అంటూ నూనె సీసాని బియ్యం చేట పక్కన పెట్టి నిస్త్రాణగా నేల మీద వొరిగిపోయాడు.

'ఒలే లచ్చీ, ఎల్లి వొంటజేసేవే.. కడుష్మండి పోతనాది" అన్నాడు మగాడు. లచ్చి మాత్రం లేవలేదు. అలాగే కూర్చుంది ఎవరికోసమో ఎదురుచూస్తున్నట్టు. వినపడలేదేమో అనుకున్నట్టుంది- మళ్ళీ అన్నాడు. బేగీ కూడొండేత్తే తినేసి ఆయిగా తొంగోచ్చు. మనకి సుకమేమన్నా వుంటే నిద్దరోయినవుడేగదే' ఆమెకి కొంచెం చిరాకేసినట్లుంది. అతను ఆకలితో బాధపడుతూ పిల్లవాడు తల్లినడిగినట్టే ప్రాధేయపడుతూనే 'అమ్మా! ఆకలే!' అంటున్నట్లునూ అడిగినా

'మనవి- వూటుబత్తెం, వుల్లయెబుగు బతుకులని మరిపిపోనావేటి? బియ్యం గింజలూ ఎండుసేపావున్నంత మాత్రానికి వొంటయిపోతదేవి?' కసురుకున్నట్టే చూసింది.

'ఓహో! వుల్లల కోసమటే.. సూత్తన్నావు!'

'పిల్లల కోసమూను'- అదిగో.. మాటోలనే వొత్తూంది బొట్టె. రాయే రత్నమా' ఆరేళ్ల పిల్ల. చిరిగి పోయిన గౌను, లాగులేదు. లేత భుజం మీద వుల్లలూ చితుకులూ చేర్చి కట్టిన చిన్నమూవు అమ్మపక్కన పడేసి అమ్మ వొళ్లో వాలిపోయింది. 'వుల్లలు కూడా వొచ్చీసేయి కదా?" గుర్తుచేశాడు మగాడు. ఆమె కదలలేదు. మరో నిముషం. బుడిబుడి నడకలతో నడవలేక నడవలేక అడుగులేసుకుంటూ వొచ్చిందో బుజ్జిముండ. దాని జుత్తుకి చమురు లేదు. దాని గుండెకి గుడ్డలేదు. ధాని వొంటికి నాలుగేళ్లు మాత్రం వుండొచ్చు.

ముండ- మహ ముద్దుగా వుంది- అనుకున్నాడు పరిశోధకుడు. సరయిన పోషణే కాని వుంటే సినిమాల్లో పాపంత చక్కగా వుండేదే!

"ఏడే బుజ్జి సంగతులు? దా" అక్కున చేర్చుకుందమ్మ.

అది గుడ్లు చక్రాల్లా తిప్పతూ. ఆరిందలా చెప్పెయ్యసాగింది. గేదెలెంటూ.. పసువులెంటా తిరుగుతూ.. అవి పేడేస్తూంటే.. కిందపడే లోవునే సేతుల్తో అట్టేసుకుంటూ.. బుగతగారిగెత్తాం కుప్ప మీద పోశానే పగలంతా. ఇయాళ గేదెలూ అవీ బలే పేడవేసినాయి. పెద్ద కుప్పయింది. బుగత మెచ్చుకుని నా బుగ్గ మీద సిటెక్కూడా వేసి రూపాయిన్నర సేతిలో పెట్టాడు. ఔనా? మరా డబ్బులట్టుకుని సావుకోరు దుకాణాన్ని కెల్లిన. మరిదిగో- ఉప్పు, సింతపండు, పచ్చిరపకాయలు. తమ్మా!.. ఆకలేత్తోందే.."

'ఇకనయినా లేచి వొంటజెయ్యొచ్చు కదే?' దీనంగా అన్నాడు మగాడు.

అంతలో గుడిసెలోంచి 'క్యారు.. క్యార్యు' చంటిపిల్లాడేడువు. ఆమె లేచి లోపలికి నడిచింది. చంటిపిల్లని దెచ్చి – 'ఆడిత్తూండడండి' అంటూ ఆడపిల్లలకిచ్చి ఆరు బయటే పొయ్యంటించింది కూతురు తెచ్చిన కట్టెవుల్లలతో.

పరిశోధకుడికంతా విచిత్రంగా వుంది వాళ్ళ జీవన విధానం.

పొయ్యి ఎర్రగా మండుతూంది.

పిల్లది ఏడుపాపేసింది ఆ వెలుగుమంటే చోద్యమనిపించాయేమో.

అందర్నూ పొయ్యిచుట్టూ కూర్చున్నారు.

అన్నముడకడానికింకా చాలా వ్యవధుందని, అదే అదనని అతను వారి వద్దకు వెళ్ళాడు.

'ఓరుబాబూ తమరు?' లేవబోయాడు మగాడు

'కూర్చో కూర్చో. నేను కుటుంబ నియంత్రణ మీద పరిశోధకుణ్ని'

'ఓహో! ఆపరేసన్లాపీసరా!'

'ఊ..చూడండి.. మీరు చాలా పేదరికంలో మగ్గుతున్నారు. నోటి నిండా కూడు లేదు. ఉండడానికి సరయిన గూడు లేదు. ఈ చిన్నగుడిసెలో యిద్దరు పెద్దవాళ్లు ఐదుగురు పిల్లలూ అంటే టూమచ్. మీకెవరికి వొంటి మీద సరయిన గుడ్డ లేదు. ఎలా వుంటాయి? మీకు సంపాదన తక్కువ, సంతానం ఎక్కువ' కాదనగలరా? అన్నట్టు చూసి 'ఇంతమంది కాక ఒకరో యిద్దరో మాత్రమే పిల్లలుండుంటే మీరిన్ని కష్టాలు పడేవారేనా?' సూటిగా ప్రశ్నించాడు.

ఒక్క క్షణం- ఆలోచిస్తున్నట్టు బుర్ర గోక్కుని 'ఇంతకంటే ఎక్కువ కష్టాలే పడే వాళ్లం బాబూ' అన్నాడు తన మాటికి తిరుగులేనట్టు కచ్చితమైన కంఠంతో. కంగుతిన్నట్టు చూశాడు పరిశోధకుడు. 'అదెలాగా? తినే నోళ్లెక్కువౌతున్న కొద్దీ అందే తిండి తగ్గిపోతుంది. అదే కదా నిజం?'

'అది నిజమేకాని- మనిషి లేకుండా వొట్టి నోరొక్కటే వుండదు కదా బాబూ?' తనూ కలగజేసుకుంది. పొయ్యి మీద చట్టెలోని ఉడుక్కొస్తున్న బియ్యాన్ని తెడ్డు పెట్టి కలువుతూనే 'మనిషంటే ఒక్కటే నోరు కాని చేతులు మాత్రం రెండు! మా సంసారం తీరే చూడండా పరేసన్లయ్యగారూ! మామ రిచ్చా దొక్కి బియ్యమట్టుగొత్తాడు ఇటు జూడండి.

ఆ కొడుకు – యీ సేపలెచ్చాడు.

ఈ కొడుకు –నూనెచ్చాడు.

ఈ పిల్ల- వుల్లలేరుకొచ్చింది.

ఇదేమో- ఉప్పు మిరపకాయలూ. ఇయన్నీ కలిస్తేనే కద నోటికి కూడు? ఇందులో ఏదినేకపోయినా కూడు తయారవదు. అంటే సేపలెచ్చే కొడుకు నేకపోయినా- నూనెచ్చే కొడుకు లేకపోయినా- వుల్లలెచ్చే పిల్ల లేకపోయినా – ఉప్పు మిరబకాయా తెచ్చేది లేకపోయినా–నోటికి కూడుండదెవరికీ- వంటకెసరే- ఉసురే' 'ఔను సారూ–' అందుకున్నాడు మగాడు. 'ఇంటికో వువ్వూ యీస్వరుడికో మాలా. పిల్లా పెద్దా నలుగురూ నాలుగు సేతులెత్తే పొయ్యిలోంచి పిల్లిలేవకేం జేత్తది? బాబూ.. మాలో మీలాగా కాదు. ఇంటిల్లి పాది పన్జేత్తం. మాకు- మనిసంటే- ముందు చేతులూ తరవాతే నోరూ. ఒక్కోనాడు సేతులు సంపాదించిందంతా తినవే తిన్లేదు నోరు. అట్నించింటు కూడా వుంటిదనుకోండద్రుష్టం బాలేని రోజున..'

అది బాబూ అసల్సంగతి. మా పేదోళ్లలో పిల్లలంటే సాపాటు దినే నోళ్లే కావు, పాటు పడే సేతులూను. మనిసికి రెండు నోళ్లూ ఒకే చెయ్యి దేముడిచ్చుంటే మీరన్నట్టు పిల్లలెక్కువ వుంటే పేదరికం కాని.. రెండు చేతులూ ఒక్కటే నోరు కనుక మనుషులూ పిల్లలూ ఎక్కువయిన కొద్దీ ఆస్తే మరి'

నివ్వెరపోయాడతను నామె తీసి చూబించిన కోణానికి. ఆమె మాటలను ఖండించేందుక్కానీ.. ఆమెకు నచ్చజెప్పేందుకుకానీ అతని దగ్గర అస్త్ర శస్త్రాలేమీ లేనట్టే అనిపించి-

శ్రమ మీద విశ్వాసం! అచంచలమయిన విశ్వాసం. కష్టే ఫలి అన్న దానిలో అపారమయిన నమ్మకమూ ఆశా. వీళ్లనెవరు, ఏ మాటలు జయించగలవు? రెక్కలని నమ్ముకునే వార నెలాటి పరిస్థితులూ ఓడించలేవేమో. నిజమైన శ్రమజీవులు వీళ్లు. ఈ బొట్టు రెండేళ్లు పోనివ్వండి. ఏం పని చేస్తదో ఎంత పన్జేస్తదో తమరే సాయంగా సూద్దూరుగాని. మా సంసార్లలో మనుషులంటే బరువు కాదు. పని! రెండేళ్లు పోయా కొత్తే.'

ఇక అతనక్కడుండలేనట్లు లేచి నడవసాగాడు.

అప్పటికి పూర్తి చీకటి పడిపోవడంతో అతను దారి కోసం తడుముకోసాగాడు.

--సమాప్తం--